
దేశాయిపేట్‌లో వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు


తాద్వాయిలో..


దోమకొండలో..


రుద్రారంలో..

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

కల్తీ కల్లు తాగడం వల్ల అనారోగ్యం బారిన పడటమే కాకుండా ఒక్కోసారి ప్రాణాపాయం కలుగుతుందని నార్కోటిక్స్ బ్యూరో అధికారులు అన్నారు. శనివారం జిల్లా వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి వారు మాట్లాడారు. కొంతమంది వ్యాపారులు కల్తీ కల్లు విక్రయిస్తూ అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ కల్తీ కల్లు విక్రయించి అక్రమంగా ఆస్తులు కూడ బెట్టుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కల్తీ కల్లుకు దూరంగా ఉండాలన్నారు. కల్తీ కల్లును ఎవరైనా విక్రయిస్తే 1908 టోల్ ఫ్రీ నెంబరుకు ఫోన్ చేసి చెప్పాలన్నారు. గంజాయి, కల్తీ కల్లుని నిర్మూలించి మన సమాజాన్ని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. పలు చోట్ల అవగాహన ర్యాలీలు నిర్వహించారు. అనంతరం ఎక్సైజ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రూపొందించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. – సాక్షి నెట్‌వర్క్


నస్రుల్లాబాద్‌లో..


బిచ్కుందలో మాట్లాడుతున్న నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ భిక్షపతి రావు


గాంధారిలో ర్యాలీ తీస్తున్న అధికారులు


సదాశివనగర్‌లో ..


ఒడ్డేపల్లిలో మాట్లాడుతున్న నార్కోటిక్స్ బ్యూరో సీఐ సామ్యానాయక్


పిట్లంలో నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న నార్కోటిక్స్ సీఐ రమేష్ రెడ్డి


పెద్దకొడప్‌గల్‌లో.. ఎస్సై జీవన్ రెడ్డి


భిక్కనూరులో..


మద్నూర్‌లో ర్యాలీ


జంగంపల్లిలో..


రాజంపేటలో..


ఎల్లారెడ్డిలో మానవహారంగా ఏర్పడిన ప్రజలు


తాండూర్‌లో వాల్‌పోస్టర్లను ప్రదర్శిస్తున్న నార్కోటిక్స్ బ్యూరో అధికారులు


మాచారెడ్డిలో మాట్లాడుతున్న ఎస్సై అనిల్


నాగిరెడ్డిపేటలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చందర్


లింగంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాంప్రసాద్

క్లుప్తంగా

53 యూనిట్ల రక్తం సేకరణ

కామారెడ్డి అర్బన్: తలసేమియా వ్యాధిగ్రస్తుల కోసం ఐవీఎఫ్, కామారెడ్డి రక్తదాతల సమూహం సంయుక్తంగా శనివారం హైదరాబాద్ కూకట్‌పల్లి మాధవరం నగర్‌లో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 53 యూనిట్ల రక్తం సేకరించినట్లు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ బాలు, రక్తదాతల సమూహం అధ్యక్షుడు జమీల్ అహ్మద్‌లు తెలిపారు. కార్యక్రమంలో శేర్ లింగంపల్లి ఎమ్మెల్యే ఏ.గాంధీ, ఐవీఎఫ్ జాతీయ వర్కింగ్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, నాయకులు కాపర్తి నాగరాజు, కార్పొరేటర్ రోజాదేవి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నట్టు వారు పేర్కొన్నారు.

'హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు'

కామారెడ్డి టౌన్: చట్టాల సవరణల పేరుతో ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వత్తాసు పలుకుతూ కార్మిక లోకానికి అన్యాయం చేస్తుందని ఆరోపించారు. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం మే 20న దేశ వ్యాప్తంగా సమ్మెకు సిద్ధం కావాలని కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి బాలరాజు, జిల్లా ఇన్‌చార్జి ఓమయ్య, సీనియర్ నాయకుడు వీఎల్ నర్సింహారెడ్డి తదితరులున్నారు.

జిల్లా కమిటీ ఎన్నిక

ఏఐటీయూసీ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షుడిగా దశరథ్, అధ్యక్షుడిగా బాలరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, సోఫియా, దాస్, ప్రధాన కార్యదర్శిగా పి.బాలరాజు, సహాయ కార్యదర్శులుగా ఎండీ రఫీక్, రేణుక, లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుబాస్ రాములు, కార్యవర్గ సభ్యులుగా సురేఖ, రాజిరెడ్డి, తదితరులను ఎన్నుకున్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర



సదాశివనగర్(ఎల్లారెడ్డి): భూంపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను శనివారం జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్ ప్రారంభించారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు సంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ సంగ్యానాయక్, మాజీ వైస్ ఎంపీపీ గాదారి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ బెంచీల కోసం చిన్నారుల వితరణ



బాన్సువాడ రూరల్: బోర్లం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులు పాఠశాలలో ఐరన్ బెంచీల కోసం తాము కిడ్డీ బ్యాంకులో దాచుకున్న డబ్బులను శనివారం విరాళంగా అందజేశారు. పాఠశాలకు చెందిన సంక్షేమన, హన్సిక, అర్జున్, శుభం, రిషిత, కార్తిక్, వర్షిత్‌తో పాటు తల్లిదండ్రులు ఏడె రమేష్, పాత్లోత్ చందర్ తదితరులు రూ.15 వేలు విరాళం అందించారు. ఈసందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అయ్యాల సంతోష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థులు మరింత సాయం అందిస్తే విద్యార్థులకు మరిన్ని ఐరన్‌బెంచీలు అందుబాటులోకి తెస్తామన్నారు. చిన్ననాటి నుండి సమాజం కోసం సేవలందించాలనే చిన్నారుల తపన అభినందనీయమన్నారు.

మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శనివారం హౌసింగ్ డిప్యూటీ ఈఈ గోపాల్ మార్కింగ్ ఇచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మోడల్ హౌస్‌కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి నాయకులు రమేష్ యాదవ్, ఆకాష్, తోట రాజు, కోరమండల్ సాయాగౌడ్, తదితరులు ఉన్నారు.

రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలి

- డీసీవో రామ్మోహన్

సాక్షి స్పందన

లింగంపేట(ఎల్లారెడ్డి): జిల్లాలోని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని డీసీవో రామ్మోహన్ సూచించారు. శనివారం ఆయన లింగంపేట మండలం శెట్పల్లి సంగారెడ్డి శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. సాక్షి దినపత్రికలో శనివారం ప్రచురించిన 'వడ్లు కొనేదెప్పుడో' శీర్షికన ప్రచురితమైన వార్తకు డీసీవో స్పందించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రైతులకు కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ కోసం టెంట్లు, రాత్రివేళ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఏఎస్‌వో నర్సింలు, సీఈవో శ్రీనివాస్ ఉన్నారు.


రికార్డులు పరిశీలిస్తున్న డీసీవో రామ్మోహన్

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలి

కామారెడ్డి అర్బన్: శాంతి భద్రతలు అదుపు తప్పిన పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించి హిందువులపై దాడులు చేస్తున్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ డిమాండ్ చేసింది. వీహెచ్‌పీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి వినతి పత్రం అందజేశారు. దేశంలో హిందువులకు రక్షణ లేకుండా పోతుందని, పశ్చిమ బెంగాల్‌లో అక్కడి మమత బెనర్జీ ప్రభుత్వం పట్టించుకోనందున రాష్ట్రపతి పాలన విధించాలని వీహెచ్‌పీ విభాగ్ ప్రముఖ్ గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో పరిపాలన అధికారికి వినతి పత్రం అందజేశారు. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నేతలు ఏ.శ్రీనివాస్, పాపారావు, శ్రీకాంత్ రావు, వివేకానంద్ అశోక్, వంగ ప్రసాద్, విశ్వం గుప్తా, భాస్కరాచారి, సాయిరాంరెడ్డి పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి


ఫరీదుపేటలో సీమంతం చేస్తున్న అంగన్‌వాడీలు


దుర్కిలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ వాణి

మాచారెడ్డి: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పాల్వంచ సెక్టార్ సూపర్‌వైజర్ అనసూయ సూచించారు. శనివారం పాల్వంచ మండలం ఫరీదుపేటలో పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణీలు పౌష్టికాహారం తీసుకుంటేనే గర్భంలోని శిశువు ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం చేయించారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): పౌష్టికాహారం అందించడం వల్లే చిన్నారులు లోపాలు లేకుండా ఎదుగుతారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి అన్నారు. శనివారం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పోషణ అభియాన్‌ను దుర్కి గ్రామంలో నిర్వహించారు. జీపీ కార్యదర్శి సరిత పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి



కామారెడ్డి టౌన్: ఈ నెల 25 నుంచి 27 వరకు ఖమ్మం జిల్లాలో జరిగే ఎస్ఎఫ్ఐ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అరుణ్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముందు మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ మహాసభలో విద్యారంగ సమస్యలు, భవిష్యత్ పోరాటాల కార్యాచరణపై చర్చలు ఉంటాయన్నారు. నాయకులు రాహుల్, నవీన్, సుధీర్, నితిన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలపై బీజేవైఎం ఫిర్యాదు



కామారెడ్డి టౌన్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేతలు అద్దంకి దయాకర్, అంజన్‌కుమార్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం ఆధ్వర్యంలో శనివారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు మాట్లాడుతూ.. తక్షణమే కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. నాయకులు ప్రభాకర్, నరేష్, రాజేష్, భరత్, సాయి, తదితరులున్నారు.

సేవాలాల్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవం

ఎల్లారెడ్డిరూరల్: హాజీపూర్‌లో సేవాలాల్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా హోమం చేశారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

పదకొండైనా... పత్తాలేని అధికారులు

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వ ఉద్యోగులు సమయపాలన పాటించడకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం నిజాంసాగర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమయం 11 గంటలు అయినా ఎంపీడీవో గంగాధర్‌తో పాటు అధికారులు ఎవ్వరూ కుడా విధులకు హాజరు కాలేదు. ఇద్దరు అటెండర్లు, ఒక్క కంప్యూటర్ ఆపరేటర్ మాత్రమే సమయానికి వచ్చారు. రాజీవ్ యువ వికాస్‌తో పాటు రేషన్ కార్డుల్లో పేర్ల నమోదు కోసం వచ్చిన ప్రజల నుంచి అటెండర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు దరఖాస్తులను స్వీకరించారు. మండల పరిషత్ అధికారులు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.


అధికారులు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ


నస్రుల్లాబాద్‌లో..


ఎల్లారెడ్డిలో వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డిలో బీఆర్ఎస్ నాయకులు శనివారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే మహాసభ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. మండల, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు జలందర్‌రెడ్డి, సతీష్, నాయకులు రాజు, అరవింద్, ఎల్లారెడ్డి, వెల్లుట్ల సొసైటీ చైర్మన్లు నర్సింలు, సాయిలు తదితరులున్నారు.

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. బాన్సువాడ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, నాయకులు జి.నర్సింలు, సాయికుమార్, సాయిలు, మోసిన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన


మద్నూర్‌లో అవగాహన కల్పిస్తున్న సిబ్బంది


ఎల్లారెడ్డిలో ..

మద్నూర్(జుక్కల్): అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలు తెలుసుకోవాలని అగ్నిమాపక శాఖాధికారి రాజయ్య సూచించారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలో శనివారం అగ్ని ప్రమాదాలపై సిబ్బంది అవగాహన కల్పించారు. ముందు జాగ్రత్తతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డిలో దుకాణదారులకు అగ్ని ప్రమాదాల నివారణపై శనివారం అవగాహన కల్పించారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక సిబ్బంది పట్టణంలోని దుకాణాదారులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అగ్నిమాపక సిబ్బంది వినోద్, నరేందర్ తదితరులున్నారు.

సంక్షిప్తం

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

సదాశివనగర్(ఎల్లారెడ్డి): పద్మాజీవాడిలో శనివారం సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ లింగారెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో రోడ్డు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు బాలయ్య, శ్రీనివాస్ రెడ్డి, లింగారెడ్డి, శివరాజు తదితరులు పాల్గొన్నారు.

జొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్ నగర్ మండలంలోని సింగితం గ్రామంలో శనివారం జొన్న కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయశాఖ అధికారిణి నవ్య ప్రారంభించారు. గున్కుల్ సొసైటీ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాయకులు రఫీ, వెంకటేశం, సిద్ధిరాములు, శంకర్‌రెడ్డి, గంగారెడ్డి, విఠల్, సొసైటీ సీఈవో రాములుసేట్ తదితరులున్నారు.

మల్లూర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్): ప్రభుత్వ మద్దతు ధర కోసం జొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏలె మల్లికార్జున్ అన్నారు. శనివారం మల్లూర్‌లో స్థానిక సొసైటీ చైర్‌పర్సన్ ఒంటరి కల్యాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. నాయకులు శ్రీనివాస్, విఠల్‌రెడ్డి తదితరులున్నారు.

పశువులకు టీకాలను వేయించాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను వేయించాలని మండల పశువైద్యాధికారి రమేష్ సూచించారు. బ్రహ్మాజీవాడిలో శనివారం పశువైద్యశిబిరం ఏర్పాటు చేసి ఆవులు, గేదేలకు గాలికుంటూ నివారణ టీకాలను వేశారు. వైద్య సిబ్బంది పోచయ్య, కొండల్‌రెడ్డి, ప్రేమ్‌సింగ్, గోపాలమిత్రలు మహిపాల్‌రెడ్డి, బ్రహ్మం, పాడిరైతులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

బాన్సువాడ రూరల్: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ బాన్సువాడ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ జుబేర్ కోరారు. శనివారం ఆయన బాన్సువాడ మండలంలోని కోనాపూర్, హన్మాజీపేట్, సంగోజీపేట్ తదితర గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలను సన్నద్ధం చేశారు. నాయకులు ఎర్రవటి సాయిబాబు, గంగాధర్, వసంత్‌రావు, బోడ చందర్ తదితరులు ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో జ్ఞాన జ్యోతి కలశయాత్ర



కామారెడ్డి అర్బన్: అఖండ జ్యోతి మాతాజీ జన్మశతాబ్ది సందర్భంగా శనివారం సాయంత్రం కామారెడ్డి పట్టణంలో భక్తి శ్రద్ధలతో భారీ జ్ఞానజ్యోతి కలశయాత్ర నిర్వహించారు. సాయిబాబా దేవాలయం నుంచి నిజాంసాగర్ రోడ్డులోని లక్ష్మీనగర్ కాలనీ వరకు కలశయాత్ర కొనసాగింది.